క్లుప్తంగా

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



కోనూరులో ఫర్టిలైజర్ షాపులో తనిఖీ చేస్తున్న ఏవో, ఎస్సైలు

కాసిపేట: మండలంలోని కోనూరు, ముత్యంపల్లిలో ఆదివారం వ్యవసాయాధికారిణి వందన, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు, కాసిపేట ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. స్టాక్ వివరాలు, విత్తన నిల్వలు పరిశీలించారు. రోజువారీగా స్టాక్ వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని, అమ్మిన వివరాలు ప్రత్యేకంగా నమోదు చేసి సమాచారం అందించాలన్నారు. రైతులకు తప్పకుండా బిల్లు రశీదులు ఇవ్వాలని, కాలం చెల్లిన విత్తనాలు అమ్మరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏఈవో రమ్య, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న ఫర్ ది పీపుల్ సభ్యులు

కాసిపేట: సోమగూడెం అంజనీపుత్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు తోటి ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆదివారం రూ. పదివేలు ఆర్థిక సాయం అందజేశారు. కొద్ది రోజుల క్రితం తోటి ఆటోడ్రైవర్ ఎండీ తాజ్ అనారోగ్యంతో మృతిచెందగా తోటి ఆటో డ్రైవర్ల తరుపున అతడి కుటుంబానికి సాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ కాసు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగపురి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ దూడం రాజు, బూడిద రమేష్, లక్ష్మణ్ తదితరులున్నారు.

మందమర్రిరూరల్: పట్టణంలోని శ్రీపతినగర్‌కు చెందిన మహ్మద్ బాబా తాజొద్దీన్ నఫియా సుల్తానా దంపతుల కుమార్తెకు పెళ్లి కుదిరింది. ఆ కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో ఫర్ ది పీపుల్ ఆర్గనైజేషన్ వారు దాతల నుంచి సేకరించిన రూ.30వేల నగదు, క్వింటాల్ బియ్యంను శ్రీపతినగర్‌లోని యువతి ఇంటికి వెళ్లి ఆర్గనైజేషన్ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు కొమ్ము అనిల్, కార్యదర్శి గుడికందుల రమేష్, కోశాధికారి చింతకింది రమేష్, సభ్యులు ఉన్నారు.

స్టార్టర్ వితరణ

భీమారం: మండలంలోని పోలంపల్లిలో గ్రామానికి నీటి సరఫరా అయ్యే మంచినీటి పథకానికి సంబంధించిన స్టార్టర్ చెడిపోయింది. కాగా గ్రామ మాజీ సర్పంచ్ దర్శనాల రమేశ్ తన సొంత ఖర్చులతో ఆదివారం స్టార్టర్‌ను కొనుగోలు చేసి గ్రామస్తులకు అందజేశారు.



బెల్లంపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీవో



వేమనపల్లి: జెండా ఎగురవేస్తున్న వైస్ ఎంపీపీ



దండేపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో...



జన్నారం: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్



లక్సెట్టిపేట: జెండా ఎగురవేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి అర్పితా మారంరెడ్డి

వైభవంగా దశాబ్ది సంబురాలు

- ఊరూరా జాతీయ జెండా ఆవిష్కరణ
- అమరవీరులకు నివాళులు
- పాల్గొన్న అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా చిత్రపటానికి క్షీరాభిషేకం



జైపూర్: జెండా ఆవిష్కరిస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్లు



డీఆర్‌డీవో సబ్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న డీఆర్‌డీవో కిషన్



తాండూర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద...

సాక్షి నెట్‌వర్క్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, రాజకీయ పక్షాల కార్యాలయాల వద్ద అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. అమర వీరుల స్థూపాల వద్ద తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జాతీయ జెండాలు ఎగురవేశారు.

- మంచిర్యాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్, మేనేజర్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అంకం నరేశ్, డీసీసీబీ డైరెక్టర్ ఎర్రం తిరుపతి, బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల కృష్ణమూర్తి, టీఎన్జీవోస్ భవన్‌లో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు రాంకుమార్, తిరుపతి, మోషిన్, అంజయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, తెలంగాణ ఉద్యమకారులు చక్రవర్తుల శ్రీమన్నారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు తులామధుసూదన్, సీపీఐ పట్టణ కార్యదర్శి ఖలీందర్‌ఖాన్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు పాల్గొన్నారు.
- బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్డీవో హరికృష్ణ, సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో ఏసీపీ ఎ.రవి కుమార్, కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కోట శివకృష్ణ, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ భాస్కర్, రైల్వే పోలీసుస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య జాతీయ జెండాలు ఎగురవేశారు.
- జన్నారం డివిజన్ కార్యాలయంలో డీఎఫ్‌వో శివ్ ఆశిష్ సింగ్ జెండా ఎగురవేశారు.
- జైపూర్ అసిస్టెంట్ కమిషనరేట్ కార్యాలయం వద్ద ఏసీపీ వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఆవిష్కరించారు.
- చెన్నూర్‌లో మున్సిపల్ చైర్మన్ అర్చనరాంలాల్ గిల్డా, సీఐ రవీందర్, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.
- లక్సెట్టిపేటలో సీనియర్ సివిల్ జడ్జి అర్పితా మారంరెడ్డి జెండా ఎగురవేశారు.

ఆయా కార్యక్రమాల్లో పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారులు, జెడ్పీటీసీలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, పంచాయతీల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, వైద్యులు, వ్యవసాయాధికారులు, ఆయా కార్యాలయాల సిబ్బంది, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కోటపల్లి: జెండా ఎగురవేస్తున్న సీఐ సుధాకర్



నెన్నెల: ఎంపీడీవో కార్యాలయంలో...



బెల్లంపల్లిరూరల్: ఎంపీడీవో కార్యాలయంలో...



చెన్నూర్: మున్సిపాలిటీ కార్యాలయంలో...



ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నివాసం వద్ద...



కన్నెపల్లి ఎంపీడీవో కార్యాలయంలో...



భీమారం: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



పాతమంచిర్యాల: సీపీఐ కార్యాలయంలో...



చెన్నూర్‌రూరల్: నాగాపూర్‌లో జెండాకు వందనం



బెల్లంపల్లి: సోనియా గాంధీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

అనధికార విద్యుత్ కోతలతో జనం అవస్థలు..!

- అధికారులను అడిగితే నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారంటూ ప్రజల ఆరోపణ



జన్నారం: రాష్ట్రంలో రాజకీయం కరెంట్ చుట్టూ తిరుగుతున్న సమయంలో జన్నారం మండలంలో అనధికార కరెంట్ కోతలు సతమతం చేస్తున్నాయి. కొన్ని రోజులుగా అనధికారికంగా కరెంట్ కోతలు ఎక్కువవుతున్నాయి. గంటల కొద్దీ కరెంట్ కోతలతో మండల వాసులు ఇబ్బంది పడుతున్నారు. పొద్దంతా కాకుండా, అర్ధరాత్రి కూడా కరెంట్ అధికారులు వినియోగదారులతో దోబూచులాడుకుంటున్నారు. అధికారులను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. కరెంట్ విషయమై అధికారులను అడిగితే తెగిన కరెంట్ తీగల కాడికి వెళ్లి చూడండని నిర్లక్ష్యంగా మాట్లాడినట్లు స్థానికులు సత్యం, మహేశ్, మీనేశ్ ఆరోపిస్తున్నారు. గురువారం రాత్రి 11గంటల నుంచి 1గంట వరకూ, శుక్రవారం రాత్రి 10.00 నుంచి 11.30 వరకూ, శనివారం సాయంత్రం 6గంటల నుంచి 8గంటల వరకూ కోతలు విధించారు. ఆదివారం మధ్యాహ్నం వర్షం రావడంతో చెట్లు పడిపోవడం వల్ల మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 8గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అధికారులు ఇప్పటికైనా అనధికార విద్యుత్ కోతలు లేకుండా చూడాలని మండలవాసులు కోరుతున్నారు. ఈ విషయంపై సబ్ ఇంజనీర్ అజయ్‌ను సంప్రదించగా 11కేవీ విద్యుత్ లైన్ తెగిపోవడం, విద్యుత్ లైన్‌పై చెట్లు పడటం వల్ల సరఫరాలో అంతరాయం ఏర్పడిందని, మరమ్మతులు చేయించి, తిరిగి సరఫరా కొనసాగించేందుకు ఆలస్యం అయిందని తెలిపారు.

'రాకేశ్‌పై దాడి అమానుషం'



రాకేశ్‌ను పరామర్శిస్తున్న దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల పట్టణ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గడప రాకేశ్‌పై ఆదివారం కొందరు దుండగులు దాడి చేసి గాయపర్చడం అమానుషమని, దాడి చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గడప రాకేశ్‌ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి మంచిర్యాలలో దౌర్జన్యాలకు అదుపు లేకుండా పోతుందని, బీఆర్ఎస్ యువ నాయకుడు గడప రాకేశ్‌పై పది మందికి పైగా దాడులు చేశారన్నారు. తల మీద దెబ్బ తగలకుండా చేతులు అడ్డుపెట్టుకుని కాపాడుకున్నారని, ఈ దాడి వెనుక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావునే ప్రధాన కారకులని ఆరోపించారు. దాడులకు పాల్పడిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎలాంటి చర్యలు చేపట్టాలో వాటిని చేపడతామన్నారు. ఎమ్మెల్యే పీఎస్సార్ నివాసానికి కూతవేటు దూరంలోనే ఈ దాడి జరగడం అమానుషమని, దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, నాయకులు గాదె సత్యం, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అంకం నరేశ్, నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీహెచ్‌పీ నాయకులు

మంచిర్యాలటౌన్: దేశ గోవంశ రక్షణ సంవర్ధన సమితి ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్, గోరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పోస్టర్లను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ సభ్యులు మాట్లాడుతూ.. గోహత్యా నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, ప్రతి జిల్లాలో కనీసం 10ఎకరాల స్థలంలో ప్రభుత్వమే గోశాలలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి వేముల రమేశ్, జిల్లా గోరక్షా ప్రముఖ్ రాజసమ్మయ్య, మహేశ్, దివ్య, జయంత్ పాల్గొన్నారు.

ఉపకార వేతనానికి నార్వాయిపేట విద్యార్థి



విద్యార్థికి జ్ఞాపిక ఇస్తున్న ఉపాధ్యాయులు

నెన్నెల: జాతీయ ప్రతిభ ఉపకార వేతనానికి (ఎన్ఎంఎంఎస్ఈ) నెన్నెల మండలం నార్వాయిపేట ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన హర్షె సుశాంత్ అనే విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోడూరి శ్రీనివాస్ తెలిపారు. ఎంపికైన విద్యార్థికి 4సంవత్సరాల పాటు ఏటా రూ.12వేల చొప్పున రూ.48వేలు ఇంటర్ పూర్తయ్యే వరకు అందిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య అందుతోందన్నారు. ప్రతిభ కనబర్చిన సుశాంత్‌కు జ్ఞాపికను అందజేసి పాఠశాల ఉపాధ్యాయులు జలంపల్లి శ్రీనివాస్, సదయ్య, స్నేహలత, కార్యదర్శి లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త రాజేశ్వరి, గ్రామస్తులు అభినందించారు.

అటెన్షన్ ప్లీజ్..



ప్రమాదకరంగా విద్యుత్ తీగలు..!

జన్నారం: మండలంలోని కవ్వాల్ గ్రామంలో విద్యుత్ తీగలు చేతికందేలా ప్రమాదకరంగా మారాయి. నెలల కాలంగా ఇలాగే ఉండటంతో, ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. అధికారులు దృష్టిసారించి, సమస్య పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

సంప్రదించాల్సిన అధికారి : లచ్చన్న, ఏఈ, విద్యుత్ శాఖ

ఫోన్ నంబర్ : 94408 14178

షెడ్‌లో వాహనాలు.. చెట్ల కింద ప్రజలు

ఫొటోలో కనిపిస్తున్న ఈ వాహన పార్కింగ్‌ను చూసి, పార్కింగ్ స్టాండ్ అనుకుంటే పొరబడినట్లే. దండేపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వివిధ అవసరాల కోసం వచ్చేవారు కూర్చునేందుకు కార్యాలయ ఆవరణలో షెడ్ నిర్మించారు. కానీ కార్యాలయ సిబ్బంది మాత్రం తమ వాహనాలన్నీ ఇందులో పార్కింగ్ చేయడంతో, అది కాస్తా చూసేవారికి పార్కింగ్ స్టాండ్‌గా కనిపిస్తోంది. షెడ్ మొత్తం వాహనాలు నిలిపి ఉంచడంతో, కార్యాలయానికి వివిధ అవసరాల కోసం వచ్చిన వారంతా కార్యాలయం బయట చెట్ల కింద ఉండిపోతున్నారు. తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది స్పందించి ప్రజల అవసరార్థం ఏర్పాటు చేసిన షెడ్‌లో వాహనాలు పార్కింగ్ చేయొద్దని పలువురు కోరుతున్నారు.

- దండేపల్లి



ప్రజల కోసం ఏర్పాటు చేసిన షెడ్డులో పార్కింగ్ చేసిన వాహనాలు